సంక్షేమాభివృద్ధికి పట్టం కట్టండి


42వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు


జగన్నాథపురంలో నివాసులకు కరపత్రం అందిస్తున్న కె.కె.రాజు

- వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

సీతంపేట: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు నిర్వహిస్తున్న మార్నింగ్ వాక్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఏ వార్డులో ఆయన ప్రచారం చేపట్టిన స్థానికులు ఘన స్వాగతం పలుకుతున్నారు. శనివారం ఉదయం 42వ వార్డు అక్కయ్యపాలెం దాలిరాజు సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న జగన్నాథపురంలోని మూడుగుళ్ల ప్రాంతంలో కార్పొరేటర్ అల్ల లీలావతి శ్రీనివాస్‌తో కలిసి ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సంక్షేమాభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లలో నియోజకవర్గంలోని ప్రతి వార్డులో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లు, డ్రెయిన్లు, స్కూళ్లు, గెడ్డలు, సామాజిక భవనాలు ఇలా అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు చేరవేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచామని చెప్పారు. రానున్న రోజుల్లో ఇదే విధంగా సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, డైరెక్టర్లు రాయుడు శ్రీను, సకలాబత్తుల ప్రసాద్, నూకరాజు, నాగమణి, సీనియర్ నాయకులు బి.గోవింద్, అంబటి శైలేష్, గంగా మహేష్, రేవతిరావు, పి.రవి, బొట్టారాజు, ఎడ్ల శ్రీనివాసరెడ్డి, 42వ వార్డు నాయకులు సబ్బి నూకరాజు, వెంకటేష్, చిన్న, బ్రహ్మాజీ, రమణమూర్తి, కొయిలాడ వేణు, శంకరరావు, పీలా గణేష్, పెంటకోట వెంకటరావు, నాని, కృష్ణవేణి, లక్ష్మి, గౌరి, మాలతి, కనకమహాలక్ష్మి, పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మీ మద్దతుతోనే నా గెలుపు

- ఆక్సిజన్ టవర్స్ వాసులను ఓటు అభ్యర్థించిన కె.కె.రాజు


ఆక్సిజన్ టవర్స్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

సీతమ్మధార: జీవీఎంసీ 23, 24 వార్డుల పరిధి సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్‌లో శనివారం వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నివాసులు ఆయనకు స్వాగతం పలికారు. టవర్స్‌లోని ప్రతి ఫ్లాట్‌కి ఆయన వెళ్లి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రం అందించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో ఉత్తర నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. పార్టీ విజయానికి కృషి చేయాలని, రెండో సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని, ఉత్తర నియోజకవర్గంలో తనను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కె.కె.రాజును సత్కరించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, సీనియర్ నాయకుడు పి.సతీష్‌వర్మ, 14, 24 వార్డుల కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, పార్టీ నాయకుడు బోణి అప్పారావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, కిరణ్‌రాజు, అంబటి శైలేష్, గుడ్ల అశోక్‌రెడ్డి, రాంబాబు, దేవరాజ్ రెడ్డి, శ్రీనివాస్, రాజు, జి.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

నూకాంబికను దర్శించుకున్న కె.కె.రాజు


అన్నప్రసాదం వడ్డిస్తున్న కె.కె.రాజు


అమ్మవారి పూజల్లో పాల్గొన్న కె.కె.రాజు, వెంకటరావులను సత్కరిస్తున్న బొగ్గు శ్రీను

కంచరపాలెం: జీవీఎంసీ 48వ వార్డు బర్మాక్యాంప్ జైభారత్‌నగర్, ఇందిరానగర్-2 ప్రాంతాల్లో నూకాంబిక అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అమ్మవారిని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జైభారత్‌నగర్ అధ్యక్షుడు బొగ్గు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని కె.కె.రాజు ప్రారంభించారు. సుమారు 5 వేల మందికి అన్నదానం చేసినట్లు బొగ్గు శ్రీను తెలిపారు. కార్యక్రమంలో ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శంకరరావు, పార్టీ వార్డు ఇన్‌చార్జి నీలి రవి, సీనియర్ నాయకుడు కర్రి రామారెడ్డి, రాజాన గంగరాజు, బొడ్డేటి అనురాధ, జేసీఎస్ కన్వీనర్ వసంతల అప్పారావు, కె శ్రీను, పద్మ, జాగరపు అప్పారావు, కల్యాణ్, శ్రీను, హేమంత్, కనక మహేష్, భరత్, శంకర్, సురేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పోలీసుల విస్తృత తనిఖీలు


ద్వారకానగర్ రోడ్డులో కారు తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ ధర్మేంద్ర

సీతమ్మధార: ఎన్నికల నేపథ్యంలో ద్వారకా జోన్ పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి గురుద్వారా, ద్వారకానగర్, సీతంపేట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎస్‌ఐ ధర్మేంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది, కేంద్ర పోలీస్ బలగాలు కార్లు, ఆటోలు, అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల నంబర్లతోపాటు వాహనదారుడి పేరు నమోదు చేసుకున్నారు. ఎక్కడ నుంచి వస్తున్నారు.. ఎక్కడికి వెళ్తున్నారు అన్న కోణంలో వాహన చోదకుడిని అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ ఫోర్స్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ సిబ్బంది పది మంది తనిఖీలు చేస్తున్నారు.

వైభవుడికి సుప్రభాత సేవ

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామికి శనివారం సుప్రభాత సేవ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సన్నిధిగొల్ల సేవ చేసి సుప్రభాతం చదివి వినిపించారు. అనంతరం స్వామికి అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకుడు శేషాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 7.30 గంటలకు బాలభోగం, 9.30 గంటలకు భక్తుల సమక్షంలో శ్రీవారికి అర్చన, మంగళాశాసనం, తీర్థప్రసాద గోష్ఠి, 10 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామార్చన, 11.30 గంటలకు రాజభోగ నివేదన జరిగాయి. మధ్యాహ్నం 300 మంది భక్తులకు అన్నసమారాధన చేశారు. సాయంత్రం 6.30 గంటలకు వైభవుడికి నక్షత్ర, కర్పూర, కూష్మాండ, కుంభ హారతులు సమర్పించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట


ముస్లింల ఇఫ్తార్ విందులో పాల్గొన్న కె.కె.రాజు, పార్టీ నాయకులు

మర్రిపాలెం: రంజాన్ మాసం సందర్భంగా 53వ వార్డు మర్రిపాలెం మసీద్ వీధిలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ముస్లింల ఆత్మీయ ఇఫ్తార్ విందులో వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు నిర్వహిస్తున్న ఉపవాస దీక్షను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముస్లిం ప్రాంతాల్లో నివసిస్తున్న వారి సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై వేసి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముస్లింలను కె.కె.రాజు కోరారు. కార్యక్రమంలో ఉత్తర ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, పార్టీ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, షేక్ బాబ్జి, ఆళ్ల శివగణేష్, చిరంజీవి, అమర్ రెడ్డి, రామలక్ష్మి, జ్ఞానేష్, హనుమంతు, సూర్య, ప్రసాద్, బాబా, వలీ, రఫీ, మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, కార్యదర్శి కలీసా బాబా, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం ఉగాది వేడుకలకు రాంభట్ల నృసింహశర్మ

సీతంపేట: శ్రీవిశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో ఈ నెల 9న పిఠాపురంలో జరగనున్న క్రోధి నామ సంవత్సర ఉగాది ఉత్సవాల్లో నగరానికి చెందిన వ్యాఖ్యాత, ప్రసంగకర్త రాంభట్ల నృసింహ శర్మ పాల్గొననున్నారు. ఉమరాలీషా పద్య కవిత్వంలో వసంత శోభ అంశంపై రాంభట్ల ప్రసంగించనున్నారు. చెన్నై, అమరావతి ప్రాంతాలకు చెందిన పలువురు సాహితీవేత్తలు సభలో పాల్గొంటారని రాంభట్ల తెలిపారు.

శని త్రయోదశి పూజలు


శనీశ్వరుడికి పూజలు చేస్తున్న భక్తులు

సీతంపేట: శని త్రయోదశి సందర్భంగా సీతంపేట పార్వతీశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. శనివారం తెల్లవారుజామున పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాన్ని దర్శించి శనీశ్వరుడికి తైలాభిషేకం చేశారు. ఆలయ అర్చకులు శివాజీశర్మ, భాస్కరశర్మ శాస్త్రోక్తంగా భక్తుల చేత శనీశ్వరునికి పూజలు చేయించి, ధూప, దీప హారతులిచ్చారు.

భద్రావతి కల్యాణ రాట మహోత్సవం


పెళ్లిరాట ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

సీతంపేట: శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రావతి భావనారుషి కల్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం ఉదయం సీతంపేటలో పెళ్లిరాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముత్తయిదువలు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సంఘ పెద్దలు కలిసి రాట వేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు గుడే రాజు, వానపల్లి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ ఉదయం 10.32 గంటలకు సీతంపేటలో భద్రావతి భావనారుషి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం సుమారు 5 వేల మందికి అన్నప్రసాద వితరణ చేపడతామని, భక్తులు పెద్ద ఎత్తున కల్యాణాన్ని వీక్షించి, ప్రసాదం స్వీకరించాలని కోరారు.

రైల్వేస్టేషన్‌లో 30 కిలోల గంజాయి స్వాధీనం


గంజాయి నిందితుడితో జీఆర్పీ సిబ్బంది

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని, గవర్నమెంట్ రైల్వే పోలీసులు శనివారం అదుపులోకి తీసుకుని గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాలలా.. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్(డీఎస్ఆర్పీ) బి.మోహనరావు ఆదేశాలతో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో ఎస్‌ఐ కె.శాంతారాం సిబ్బందితో కలసి విశాఖ రైల్వేస్టేషన్‌లోని పలు ప్లాట్‌ఫారాల్లో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఒడిశా రాయగడ జిల్లాకు చెందిన ప్రభాకాంత్ జెనా అనే వ్యక్తి విశాఖ రైల్వే స్టేషన్ మీదుగా ముంబైకి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు కనుగొన్నారు. జీఆర్పీ సిబ్బంది ఇతడిని అదుపులోకి తీసుకుని, రూ.1.50 లక్షల విలువైన 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు జీఆర్పీ సిబ్బంది తెలిపారు.

ముత్తంశెట్టి సమక్షంలో టీడీపీ నాయకుడి చేరిక


మన్యాల హనుమంతును వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సీతమ్మధార: టీడీపీ మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు సోదరుడి కుమారుడు, ఆ పార్టీ నాయకుడు మన్యాల హనుమంతు భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సీతమ్మధారలోని తన నివాసంలో శనివారం ఆయనకు ముత్తంశెట్టి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ రాష్ట్రంలో కులం, మతం, ప్రాంతం, పార్టీలు చూడకుండా సంక్షేమ పాలన సాగుతోందన్నారు. పైసా లంచం లేకుండా సచివాలయం-వలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపు కోసం బాధ్యతగా పనిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పిల్లల అభిప్రాయాలకు విలువివ్వాలి


మాట్లాడుతున్న డాక్టర్ సతీష్

మురళీనగర్: పిల్లల అభిప్రాయాలను తెలుసుకుని అవి వారి జీవితాన్ని తీర్చిదిద్దగలిగేలా తల్లిదండ్రులు అమలు చేయాలని డాక్టర్ సతీష్ వాడపల్లి అన్నారు. మురళీనగర్ వాకర్స్ పార్కులో శనివారం వాకర్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలతో స్నేహితుల్లా ఉండాలని, అనవసరంగా కోపగించుకోవడం, కొట్టడం చేయకూడదన్నారు. వారికున్న సందేహాలను ఓర్పుతో విని నేర్పుగా నివృత్తి చేయాలని సూచించారు. మంచి, చెడుల మధ్య ఉన్న తేడాను వారికి వివరించి చెప్పాలన్నారు. క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాకర్స్ వాయిస్ ఏప్రిల్ సంచికను జాలీవాకర్ ఎస్ ప్రకాశరావు ఆవిష్కరించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అదనపు కార్యదర్శి ఆర్.సత్యనాథం నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్‌ను ఘనంగా సత్కరించారు. వాకర్స్ డిస్ట్రిక్ట్-101 ఎలక్ట్ గవర్నర్ కె.ద్వారకానాథ్, వాకర్స్ క్లబ్ కార్యదర్శి పి.చెల్వరాజు, కోశాధికారి జె.కూర్మారావు, ఉపాధ్యక్షుడు ఏవీ సుబ్బారావు, ఆర్.నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

యోగా శిక్షణ తరగతులకు స్పందన


శిక్షణ ఇస్తున్న యోగా గురువు సచిన్ స్వామీజీ

కంచరపాలెం: జీవీఎంసీ 54వ వార్డు 104 ఏరియా బాపూజీనగర్ కమ్యూనిటీ హాల్‌లో బాపూజీ యువజన సేవా సంఘం అధ్యక్షుడు రామారావు, పతాంజలి యోగా శిక్షణ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథి యోగా గురువు బాబా రితేదేవ్ సచిన్ స్వామీజీ(హరిద్వార్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 120 మంది శిక్షణలో తర్ఫీదు పొందుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షుడు దేశిరావు, కార్యదర్శి మూర్తి, ఆర్.గణపతి, రాంభాయ్, కనకరాజు, రమేష్, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్‌టీఎస్ రోడ్లు తళుక్కు


సుందరంగా కంచరపాలెం మెట్టు బీఆర్‌టీఎస్ రహదారి వద్ద వై జంక్షన్

- రూ.2.90 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ
- ఫుట్‌పాత్‌లు, డివైడర్లు, స్పీడ్‌బ్రేకర్ల ఏర్పాటు
- స్థానికులు, వాహన చోదకుల హర్షం

కంచరపాలెం: బీఆర్‌టీఎస్ రహదారులు తళుక్కుమంటున్నాయి. కంచరపాలెం నుంచి మర్రిపాలెం.. అటు జ్ఞానాపురం వరకు బీటీ రోడ్లు సుందరీకరణకు నోచుకున్నాయి. జీవీఎంసీ జోన్-5 పరిధిలో ఇంజినీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణలో నాణ్యమైన తారు రోడ్లు నిర్మించారు. కంచరపాలెం, ఊర్వశి కూడలి, ఐటీఐ కూడలి, 104 ఏరియా, మర్రిపాలెం ప్రాంతాల్లో ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అభివృద్ధి పనులు చేపట్టి, మౌలిక సదుపాయాలు కల్పించారు. ఇక్కడి బీఆర్‌టీఎస్ మార్గంలో రోడ్లు గోతులతో నిండి, రక్షణ చర్యలు లేకపోవడంతో అనేక ప్రమాదాలు సంభవించాయి. ఎందరో మృత్యువాత పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి చేపట్టిన అభివృద్ధి పనులతో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టారు. జీవీఎంసీ నిధులు సుమారు రూ.2.90 కోట్లతో అందమైన బీటీ రోడ్లు, ఫుట్‌పాత్‌లు, డివైడర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, బారికేడ్లు తదితర అభివృద్ధి పనులు నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. నాటి టీడీపీ ప్రభుత్వంలో జరగని అభివృద్ధి.. నేటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సాధ్యమవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్‌టీఎస్ మార్గంలో సమస్యలు పరిష్కారం కావడం, అభివృద్ధి పనులు జరగడంతో వాహన చోదకులు, స్థానికులు హర్షిస్తున్నారు.

కంచరపాలెం - మర్రిపాలెం బీఆర్‌టీఎస్ మార్గంలో చేపట్టిన పనులు.. వెచ్చించిన నిధులు

పని	నిధులు
బీటీ రోడ్లు	రూ.2.52 కోట్లు
డివైడర్లు	రూ.28.98 లక్షలు
స్పీడ్ బ్రేకర్లు(రబ్బర్ లైట్లు)	రూ.14.80 లక్షలు
ఫుట్‌పాత్‌లు-టైల్స్	రూ.9.78 లక్షలు
జీబ్రా క్రాసింగ్ లైన్స్	రూ.17.53 లక్షలు


ఐటీఐ జంక్షన్ రోడ్డులో జీబ్రా క్రాసింగ్, డివైడర్లు

రహదారులు బాగున్నాయి



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రహదారులు బాగుపడ్డాయి. కంచరపాలెం బీఆర్‌టీఎస్ మార్గంలో బీటీ రోడ్లు, జీబ్రా క్రాసింగ్‌లు, ఫుట్‌పాత్‌లు, ట్రాఫిక్ సిగ్నళ్లు ఏర్పాటు చేశారు. పాదచారులు, వాహన చోదకులు సాఫీగా ప్రయాణిస్తున్నారు.

– పి.సాయిబాబా, కంచరపాలెం

చెప్పినట్టే అభివృద్ధి చేశారు



గత ప్రభుత్వంలో మౌలిక వసతులు, అభివృద్ధి జాడ కనిపించలేదు. 2019లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని నమ్మి ఓటేశాం. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక చెప్పినట్టే అభివృద్ధి పనులు చేశారు. మళ్లీ ఆయనే సీఎంగా రావాలి.

– పల్లా వేళంగిణీ మేరీ, ఊర్వశి కూడలి

9 నుంచి వసంత నవరాత్రి ఉత్సవాలు


ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రామాలయ కమిటీ సభ్యులు

మురళీనగర్: మురళీనగర్ రామాలయంలో వసంత నవరాత్రి పూజా మహోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యదర్శి సనపల వరప్రసాద్ తెలిపారు. ఉత్సవాల కరపత్రాలను శనివారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ నెల 9వ తేదీ ఉగాది పర్వదినాన కలశ స్థాపనతో ఉత్సవాలు ప్రారంభమై 17వ తేదీ శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణంతో ముగుస్తాయన్నారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్ కళాశాలలో వీడ్కోలు వేడుకలు

కంచరపాలెం: జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ నేతృత్వంలో శనివారం వీడ్కోలు వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన విద్యార్థినులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థిని, సీనియర్ గైనకాలజిస్ట్, రోషిని ఫెర్టిలిటీ సెంటర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ చేకూరి రమామణి మాట్లాడారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మిస్ సెయింట్ జోసెఫ్ పోటీల్లో సమీనా, నవ్య మోనికా, ద్యుతి, ఈక్షితా నాయుడు, రాజసులోచన విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో డాక్టర్ ఇ.హరిణి, సిస్టర్ జైన్ పావని, పవన్, ప్రమీల, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ, పీఆర్వో డాక్టర్ పి.కె.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.24/2023

Between:
Sri P. Govinda Reddy, Rep. by his S.P.A. holder Sri Pucha Vivek Reddy ...Plaintiff
And
Sri P. Gurunatha Reddy & another ...Defendants

SUMMONS

To,
Defendant No.2:
Sri Pucha Maheswara Rao,
S/o. late P. Appanna, Hindu, aged 52 years, R/at D.No.36-75-1, Reddy Kancharapalem, Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and another for partition of the plaint schedule properties and for other reliefs and the matter stands posted to **22-04-2024** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through Advocate on **22-04-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
V. CHANDRA SEKHAR, Advocate
Visakhapatnam, **Cell: 9848313236**.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.305/2023 in O.S.24/2023

Between:
Sri P. Govinda Reddy, Rep. by his S.P.A. holder Sri Pucha Vivek Reddy ...Petitioner/Plaintiff
And
Sri P. Gurunatha Reddy & another ...Respondents/Defendants

NOTICE

To,
Respondent No.2:
Sri Pucha Maheswara Rao,
S/o. late P. Appanna, Hindu, aged 52 years, R/at D.No.36-75-1, Reddy Kancharapalem, Visakhapatnam.

Whereas the above named petitioner filed the above I.A. for interim temporary injunction restraining the respondents, their men, agents, and whosoever acting on their behalf from alienating the suit schedule property to any third party in any manner whatsoever, till the disposal of the suit and the matter stands posted **22-04-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through Advocate on **22-04-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
V. CHANDRA SEKHAR, Advocate
Visakhapatnam, **Cell: 9848313236**.